మాదిగలకు ఇచ్చిన మాటకు సీఎం కట్టుబడి ఉండాలి

కేసరలోని అమరవీరుల స్తూపం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు

కీసర, మార్చి 16: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టామని మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్ అన్నారు.కీసరలో చేపట్టిన ఎమ్మార్పీఎస్ దీక్షలు ఆదివారం 6వ రోజుకు చేరుకున్నాయి. ముఖ్యఅతిథిగా మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుదర్శన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలను ఇచ్చిన మాటలకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్, బాల్‌రాజ్, శ్యాంసుందర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కీసరగుట్టలో ఎమ్మెల్సీ పూజలు

గర్భాలయంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ

కీసర, మార్చి 16: కీసరగుట్ట భవానీ రామలింగేశ్వరస్వామికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పీఆర్‌టీయూఎస్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి,ఉపాధ్యాయ సంఘాల నేతలతో కలిసి ఆదివారం స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమందిరంలో ఈఓ కట్టా సుధాకర్‌రెడ్డి, వేదపండితులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎంఈఓ శశిధర్, కాంప్లెక్స్ హెచ్‌ఎం రవీందర్, ఆయామండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కారు డ్రైవర్ అదృశ్యం

సాయిరాం(ఫైల్)

జవహర్‌నగర్, మార్చి 16: కారు డ్రైవర్ అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి హకీంపేటలో చోటుచేసుకుంది.ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం హకీంపేటకు చెందిన మెడి మాధవి, భర్త రాజుకు ముగ్గురు కుమారులు, కుమార్తెతో కలిసి నివసిస్తున్నారు. పెద్ద కుమారుడు సాయిరాం(23)కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవ నం సాగించేవాడు. ఈనెల 15న పని ఉందని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సాయిరాం ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దశల వారీగా అభివృద్ధి పనులు చేపడుతాం

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కార్పొరేటర్ ప్రభుదాసుతో కలిసి ఎక్స్‌టెన్షన్ షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్, మార్చి16 : ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ కమ్యూనిటీహాల్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఎక్స్‌టెన్షన్ షెడ్డును కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, ఉపాధ్యక్షుడు కృష్ణ మోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, కోశాధికారి జి. రామ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శులు బీఎస్ఆర్ మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, స్థానిక నాయకులు కామేశ్వరరావు, రాజేశ్వరరావు, సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, గుమ్మడి జంపాల్రెడ్డి, హరినాథ్ రెడ్డి, పూస రమేశ్, నవీన్ గౌడ్, అహ్మద్ గోరి దండం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన దళిత సంఘాల జేఏసీ

కాప్రా:దళిత సంఘాల జేఏసీ నాయకులు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డిని సైనిక్ పురిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా ఎన్నికైన కరాటే శ్రీరామ్ ను, ఇతర జేఏసీ నాయకులను ఎమ్మెల్యే అభినందించి, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఎస్ నాయకులు నల్ల రాధాకృష్ణ, బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య, మీర్‌పేట్‌హెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ జే.ప్రభుదాస్, పొరపాక అంజి,వెంకటేశ్, దాసరి కర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వానం

మేడ్చల్: మేడ్చల్‌లో నిర్వహించనున్న మల్లికార్జున స్వామి కల్యాణోత్సవానికి రావాలని కోరుతూ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని ఆదివారం బీఆర్ఎస్ మేడ్చల్ పట్టణ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, మాజీ కౌన్సిలర్ స్వామియాదవ్, నాయకులు నవీన్‌రెడ్డి, మధుకర్‌యాదవ్ కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.

సంస్కృతి టౌన్‌షిప్‌లో ఓనర్లకు రక్షణ కరువు

పోచారం,మార్చి16: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ ప్రతినిధులు స్థానికులపై దాడికి దిగడం అన్యాయ మని మాజీ కౌన్సిలర్ అసోసియేషన్ ప్రతినిధి బి.హరిప్రసాద్‌రావు అన్నారు. శనివారం రాత్రి టౌన్‌షిప్‌లో మహిళపై దాడి విషయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. స్థానికంగా పిల్లల మధ్య జరిగిన చిన్న ఘర్షణను అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ స్థానికంగా ఉండే ఉమ అనే మహిళపై చేయిచేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన పేర్కొన్నారు.స్థానికంగా హోటల్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న ఆమెను ఇండ్లలో హోటల్ నిర్వహించకూడదని మొదటి నుంచి ఆ మహిళను అసోసియేషన్ ప్రతినిధులు ఇందిర,సత్యానారాయణలు టార్గెట్ చేస్తున్నట్లు వివరించారు.అసోసియేషన్ ప్రతినిధుల నుంచి టౌన్‌షిప్ ఓనర్లకు రక్షణ లేకుండా పోయిందని ఆయన వివరించారు. బాధ్యతగల పదవిలో ఉండి ఒక మహిళపై చేయిచేసుకోవడాన్ని ఖండిస్తున్నట్లు హరిప్రసాద్‌రావు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

కలెక్టరేట్ ఎదుట నేడు సీఐటీయూ మహాధర్నా

మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 16: ఈనెల 17, 18వ తేదీల్లో కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు జిల్లా సీఐటీయూ కార్యదర్శి ఉన్నీ కృష్ణన్ తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందని,అందుకు నిరసనగా రెండు రోజుల పాటు కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నామని, అందుకు అంగన్‌వాడీ ఉద్యోగులు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

జర్నలిస్టు సంతోష్‌కు ఘన నివాళి

కాప్రా ,మార్చి 16: ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందిన సీనియర్ జర్నలిస్టు కూరెల్లి సంతోశ్‌గౌడ్ పెద్దకర్మ ఆదివారం ఈసీఐఎల్ సమీపంలోని గాయత్రీనగర్‌లో ఆయన నివాసంలో నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, బంధుమిత్రులు సంతోశ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు , పజ్జూరి పావని రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బైరి నవీన్ గౌడ్, భాస్కర్ గౌడ్ ,రాఘవేంద్ర గౌడ్ , రామచంద్ర గౌడ్, కాంగ్రెస్ నాయకులు నాగ శేషు, టీయూడబ్ల్యూజేరాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్ రెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్‌ప్రెసిడెంట్ విజయ్, సలహాదారుడు జ్యోతిర్మయి చారి, జర్నలిస్టులు భిక్షపతి, రమేశ్ యాదవ్, రాము,రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ జర్నలిస్ట్ కూరెల్లి సంతోశ్‌గౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు

శ్మశానవాటికను డంప్‌యార్డుగా మార్చడం హేయమైన చర్య

మచ్చ బొల్లారంలోని హిందూశ్మశానవాటికను డంప్‌యార్డుగా మార్చినందుకు నిరసనగా స్థానికులతో కసి ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మార్చి 16: హిందు శ్మశాన వాటికను డంప్ యార్డుగా మార్చడం హేయమైన చర్య అని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మచ్చబొల్లారంలోని శ్మశానవాటికి స్థలాన్ని రాంకీ, జీహెచ్‌ఎంసీ చెత్త డంప్ యార్డుగా మార్చినందుకు నిరసనగా స్థానిక కాలనీలవాసులతో కలిసి ఎమ్మెల్యే ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ డంప్ యార్డు వల్ల దుర్గంధంతో స్థానికులు ఇబ్బందలు పడుతున్నారని అన్నారు. గతంలో హిందు శ్మశానవాటిక కోసం కేటాయించిన స్థలంలో రాంకీ, జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఆక్రమించుకుని చెత్త డంప్ యార్డుగా మార్చారన్నారు. రోజు దాదాపు 110ఆటో ట్రాలీల్లో చెత్తను ఇక్కడికి తీసుకువస్తున్నారని అన్నారు. చుట్టు పక్కల ఉన్న కాలనీ వాసులు వ్యాధుల బారిన పడుతున్నారని అన్నారు. ప్రజా ఆరోగ్యం కోసం ఇక్కడ చెత్త వేయవద్దని అన్నారు. డంప్ యార్డును తరలించే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి, రమేష్, అనిల్‌కిశోర్, పరమేష్, చరణ్‌గిరి, శోభన్‌బాబు, ఉదయ ప్రకాష్, దిలీప్, సుధాకర్, ఆనందరావు, ప్రవీణ్, సురేష్, అమరేందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, సహరేవ్, శ్రీనివాస్‌రావు, కవిత, పుష్ప పాల్గొన్నారు.

క్షత్రియులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రాంతీయ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారంలో మాట్లాడుతున్న ప్రతినిధులు

రామంతాపూర్, మార్చి 16 : సోమవంశ సహస్రార్జున క్షత్రీయ ఖత్రి ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం ఉప్పల్ ఆత్మ గౌరవ భవన్‌లో ఆదివారం జరిగింది. క్షత్రీయ సమాజ్ ప్రాంతీయ కమిటీ అధ్యక్షులు గా రిటైర్డ్ ఐపీఎస్ డాక్టర్ విశ్వనాథ్ రవీందర్ ,అఖిల భారతీయ క్షత్రియ సమాజ్ ఉపాధ్యక్షులు విశ్వనాథ్ బాలకిషన్ హాజరైనారు.రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్ రవీందర్ తోపాటు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకార చేశారు. సమాజ అభివృద్ధికి సంక్షేమానికి ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు.క్షత్రీయులు అందరు కలిసికట్టుగా ఉండి అన్నిరంగాల్లో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు విశ్వనాథ్ ఆశోక్,టంక్ విష్ణు,పూజారి రాజేశ్వర్, దినేశ్ వైద్య, నర్సింహరావు,గణేశ్,మీనాక్షి దొండి,విశ్వనాథ్ విశాల్,తదితరులు పాల్గొన్నారు.

అలరించిన గాత్ర, నృత్య ప్రదర్శనలు

నృత్య ప్రదర్శనలిస్తున్న కళాకారులు

కొండాపూర్, మార్చి 16 : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు కళాకారుల గాత్ర, నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో భాగంగా చెన్నై నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి వర్షరాజ్ కుమార్ అర్ధనారీశ్వర స్తోత్రం, కంజదళయాదాక్షి, అన్నమయ్య కీర్తన, మీరా భజన, తిల్లాన అంశాలను భరతనాట్య రూపంలో ప్రదర్శించి మెప్పించారు. స్నేహ రాంచందర్ శిష్య బృందం సంగీత కచేరిలో ఏకదంతం వినాయక, నమో శారదా, రామ రామ, శంకర పూజితేయ్, ఎందుకయ్యా సాంబశివ, అంబుజవాసిని, జయ జయ ప్రియభారతి పాటలను దివ్య, అనన్య, లహరి, హితేశ్ తదితరులు ఆలపించారు. అనంతరం కూచిపూడి నృత్య ప్రదర్శనలో భాగంగా గజానయుతం, తుంబుర మీటేదేవ, జతిస్వరం, రామదాసు కీర్తన, జనుత శబ్దం, ఆధ్యాత్మరామాయణ కీర్తన అంశాలను తాన్యా శ్యామా, ఆధ్య, నేహ, నైతిక, సాయి శ్రీక్షిత, అవంతిక, కీర్తిక, అడ్వికా కృషిత ప్రదర్శించిన తీరు ఆధ్యంతం ఆకట్టుకుంది. నాట్య గురువులు పద్మ కళ్యాణ్, నిరంజన్ విచ్చేసి కళాకారులను అభినందించారు.

కిడ్నీ వ్యాధులపై అవగాహన బైక్ ర్యాలీ

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఏసీబీ సత్యనారాయణ తదితరులు

కొండాపూర్, మార్చి 16 : ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్స్, హార్లీ డేవిడ్సన్ బైకర్స్ సంయుక్తంగా ఆదివారం కిడ్నీ వ్యాధులపై అవగాహన పెంచేందుకు హైటెక్‌సిటీలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిడ్నీ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం అభినందనీయమన్నారు. నెఫ్రాలజీ విభాగం డైరెక్టర్ డాక్టర్ కమల్‌కిరణ్ మాట్లాడుతూ.. మూత్రపిండాల సమస్యలను పట్టించుకోకపోవడంతో అవి పాడయ్యే అవకాశం ఉంటుందన్నారు. సమస్యను ప్రారంభ దశలోనే గుర్తిస్తే నయం చేయగలుగుతామన్నారు. కార్యక్రమంలో వైద్యులు, బైకర్స్ పాల్గొన్నారు.

కరాటే, కుంగ్‌ఫూలో సత్తా చాటిన విద్యార్థులు

కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో ప్రతిభ చూపిన చందానగర్ చాంపియన్ అకాడమీ విద్యార్థులు

మాదాపూర్, మార్చ్ 16: చందానగర్ చాంపియన్ కిక్ బాక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ కోచ్ డి. లక్ష్మణ్ ఆధ్వర్యంలో 3వ నేషనల్ కరాటే తైక్వాండో, కుంగ్‌ఫూ చాంపియన్‌షిప్-2025 రాష్ట్ర స్థాయి పోటీలు జరిగాయి. యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే అకాడమీ నిర్వహణలో ఆదివారం మేడ్చల్‌లో జరిగిన కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో పలువురు విద్యార్థులు సత్తాచాటారు. వీరిలో ఎం. ధనుశ్‌రెడ్డి, ఎ. రోహిత్ హనుమాన్, అకిల్, గీతాకృష్ణ, ఏకాంశ్, శివదుర్గ, కె. గోవర్ధన్ గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకోగా ఎం. రిషికేశ్వర్‌రెడ్డి, జిష్ణువర్ధన్, డి.పార్థు, ప్రజయ్ సిల్వర్ మెడల్స్ దక్కించుకున్నారు. అనంతరం యూనివర్సల్ 369 షోటోకాన్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు శిహాన్ జి. సాయి కుమార్, కోచ్ లక్ష్మణ్‌తో కలిసి విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలను అందజేశారు. కోచ్ లక్ష్మణ్‌తోపాటు పోటీలో ఘన విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులు అరెస్టు

దుండిగల్, మార్చి 16: పార్కులో గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించారు. వీరిలో నలుగురు విద్యార్థులు కాగా ఒకరు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ప్రగతినగర్ ఆర్కే లేఅవుట్, మిథులానగర్ లోని అబ్దుల్ కలాం పార్క్‌లో శనివారం రాత్రి ఐదుగురు వ్యక్తులు సిగరెట్ల మాటున గంజాయి సేవిస్తున్నట్టు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. ఎస్సై హరీశ్ సిబ్బందితో కలిసి పార్కులోకి వచ్చారు. గమనించిన సదరు యువకులు తమ చేతిలోని గంజాయి సిగరెట్లను కిందపడేసి అనుమానాస్పదంగా వ్యవహరిస్తుండటంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయి సేవిస్తున్నట్లు అంగీకరించారు. వెంటనే ఐదుగురిని ఎన్డీపీఎస్ యాక్ట్ కింద అరెస్ట్ చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, కేపీహెచ్‌బీ అడ్డగుట్టలోని బాలాజీ బాయ్స్ హాస్టల్‌లో ఉంటున్న ఏపీలోని వైయస్సార్ కడప జిల్లాకు చెందిన వేణుగోపాల్‌రెడ్డి (26), ప్రగతినగర్ లోని పీపుల్స్ హాస్పిటల్ సమీపంలో నివాసం ఉంటున్న విద్యార్థి అరవపల్లి దుర్గాప్రసాద్ (19), గాజులరామారం డివిజన్ రొడామేస్త్రీనగర్‌కు చెందిన విద్యార్థి జరపాల ప్రశాంత్‌నాయక్(19), నిజాంపేటలోని రాజధాని స్కూల్ సమీపంలో వెంకట సాయి రెసిడెన్సీలో ఉంటున్న కసినా తనూజ్ నాగ కుమార్(20), ప్రగతినగర్ కాకతీయ హిల్స్ లో ఉంటున్న విద్యార్థి కొంగర సాయి బాలాజీ(19) ఉన్నారు. కాగా వీరందరికీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వేణుగోపాల్‌రెడ్డి గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. వారి వద్ద 60 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

'కృషి కాలనీ' అధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్



సత్యనారాయణగౌడ్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

జీడిమెట్ల, మార్చి 16: సుభాష్‌నగర్ డివిజన్ పరిధి కృషి కాలనీ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా సత్యనారాయణగౌడ్ ఎన్నికయ్యారు. కృషి కాలనీలో మొత్తం 264 ఓట్లు ఉన్నాయి. ఆదివారం జరిగిన ఎన్నికల్లో 262 ఓట్లు పోలాయ్యాయి. అధ్యక్షుడిగా ఎన్నికైన సత్యనారాయణగౌడ్‌కు 135 ఓట్లు పోలవ్వగా ప్రత్యర్థి మజీద్ పాషాకు 124 ఓట్లు వచ్చాయి. 11 ఓట్ల తేడాతో సత్యనారాయణగౌడ్ ఎన్నికల్లో విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం సత్యనారాయణగౌడ్ కాలనీలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఆయన్ను పలు వురు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

ఎన్ఎఫ్‌సీనగర్‌లో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ కౌన్సిలర్ రమాదేవి మహిపాల్ గౌడ్

ఘట్‌కేసర్,మార్చి 16: పేదలకు వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుండాలని ఘట్ కేసర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ అన్నారు. ఎన్ఎఫ్‌సీనగర్‌లోని బస్తీ దవాఖాన ఆవరణలో సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లింగస్వామి, ట్రస్ట్ చైర్మన్ సుందర్ రావు, కార్యదర్శి శ్రీకాంత్, సభ్యులు వీరారెడ్డి, బంగారు బాబు, దేవేందర్, శరబంద, ఐలయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర, మార్చి 16: ఇటీవల మృతి చెందిన రామిడి తాటి బాయి యాదిరెడ్డి కుటుంబాన్ని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్‌రెడ్డి ఆదివారం పరామర్శించి వారి కుటుంబానికి విజయ్‌రెడ్డి రూ. 10వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు బండారి శ్రీనివాస్‌రెడ్డి, రామిడి సుధాకర్‌రెడ్డి, కందాడి నరసింహారెడ్డి, నూకల గూడెం కృష్ణారెడ్డి, కాంసాని మోహన్‌రెడ్డి, బి. రాజీరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మాదాపూర్, మార్చి 16: గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకా రం... మాదాపూర్‌లోని 100 ఫీట్ల రోడ్డు పక్కన గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికంగా విచారించగా వివరాలు తెలియరాలేదు. మృతుడు 5'6 అడుగుల ఎత్తు, నీలి రంగు చొక్కా, బూడిద రంగుజీన్స్ ధరించి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడు లేబర్ పని చేసే వ్యక్తిగా భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు

బోడుప్పల్, మార్చి 16: మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌గౌడ్‌కు ఆదివారం ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బోడుప్పల్ నాయకులు సోమన్న గౌడ్ తదితరులు.

పోగొట్టుకున్న బ్యాగు తిరిగి అప్పగింత

బాధితుడు మధుసూదన్‌రావుకు బ్యాగును అందజేస్తున్న ట్రాఫిక్ పోలీస్ అధికారులు

మియాపూర్, మార్చి 16; నగదు ఉన్న బ్యాగును పోగొట్టుకున్న వ్యక్తికి కానిస్టేబుల్ తిరిగి అప్పగించి నిజాయితీని చాటుకున్నాడు. వివరాలిలా ఉన్నాయి.. మియాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధి ఆల్విన్ చౌరస్తాలో కంసాలి పనిచేసే మధుసూదన్ రావు ద్విచక్ర వాహనంపై వెళ్తూ తన బ్యాగు నుజారవిడుచుకున్నాడు. అదేప్రాంతంలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ రాజేశ్ బ్యాగును గుర్తించి తెరిచి చూడగా అందులో డబ్బులు ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే ఆ బ్యాగును మియాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. అనంతరం బాధితుడు మియాపూర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో సంప్రదించగా వివరాలు తెలుసుకుని పోగొట్టుకున్న నగదు బ్యాగును ట్రాఫిక్ ఎస్ఐ నవీన్‌కుమార్ సమక్షంలో బాధితుడికి అందజేశారు నిజాయితీని చాటుకున్న ఏఆర్ కానిస్టేబుల్ రాజేశ్‌ను పోలీస్ అధికారులు అభినందించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

పీర్జాదిగూడ మార్చ్ 16: గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనంప్రకారం... ఆదివారం నారపల్లి లక్ష్మీనగర్ కాలనీలో గుర్తుతెలియని వ్యక్తి పడి ఉండగా గమనించిన స్థానికులు 100కు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించగా అప్పటికే ఆ వ్యక్తి మృతి చెందినట్లు తెలుసుకొని మృతదేహాన్ని గాంధీ దవఖానకు మార్చురీకి తరలించారు. మృతుడు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసు ఉంటుందని, మృతుడు వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే మేడిపల్లి పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

దుండిగల్, మార్చి 16: సీఎం సహాయనిది పేదలకు వరంగా మారిందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన కొట్టె రామాంజనేయులు, నునావత్ శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందేందుకు స్థోమత లేక మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్‌ను ఆశ్రయించారు. దాంతో ఆయన సీఎం సహాయనిధికి సిఫారసు చేయగా ప్రభుత్వం వారికి ఒక్కొక్కరికి రూ. 40వేల చొప్పున సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు చేసింది. ఆ చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు గాజురామారంలోని తన కార్యాలయంలో శ్రీశైలంగౌడ్ అందజేశారు. పేదలకు సీఎం సహాయనిధి ఎంతో మేలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, అరుణ్, ఆంజనేయులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.